



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 14 జూలై 2025 పేజీలు : 04


# ఏపీకి ఓడీఓపీ అవార్డుల పంట రాష్ట్రంలో మరిన్ని ఆప్కో షోరూమ్‌లు ప్రారంభం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ జులై 13 ప్రభాతవార్త

వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్(ఓడీ – ఓపీ) కింద ఆంధ్రప్రదేశ్ కు తొమ్మిది ఉత్పత్తులకు అవార్డులు వచ్చినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆదివారం పట్టణంలో పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాడారు. తొమ్మిది ప్రొడక్టుల్లో ఏడు ఉత్పత్తులు చేనేత, హస్త కళలకు చెందినవి కాగా, రెండు వ్యవసాయ రంగానికి సంబంధించినవని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత పరిశ్రమ, హస్త కళలు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నా యన్నారు. అవార్డులో పొందిన వాటిలో విజయ నగరం జిల్లా నుంచి బొబ్బిలి వీణ, అనకాపల్లి జిల్లా నుంచి ఏటికొప్పాక బొమ్మలు, కాకినాడ నుంచి పెద్దాపురం సిల్క్ శారీ, బాపట్ల నుంచి చీరాల సిల్క్ శారీ, తిరుపతి నుంచి వెంకటగిరి శారీ, నర్సాపూర్ అల్లికల కుట్టు, సత్యసాయి జిల్లా నుంచి ధర్మవరం పట్టు చీరలు ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగం నుంచి గుంటూరు మిర్చి, శ్రీకాకుళం నుంచి జీడిపప్పు ఎంపికయ్యాయన్నారు. న్యూఢిల్లీలోని భారత మండ పంలో నిర్వహించే కార్యక్రమంలో ఓడీఓపీ అవార్డులను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అందజేయనున్నా రన్నారు. అవార్డుల స్వీకరణకు తనతో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు, కళాకారులు ఆదివారం ఢిల్లీ వెళుతున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రానికి పది అవార్డు రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారురాష్ట్రంలో మరిన్ని ఉత్పత్తులకు వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్ గుర్తింపు తీసుకురాడానికి తీవ్రంగా కృషి చేస్తానన్నారు. ఇదే విషయమై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకెళ్లారన్నారు. కడపలో అరటి, చిత్తూరు టమోటా, అనంతపురం వేరు శనగ ఉత్పత్తులను ఎంపిక చేసేలా కృషి చేస్తున్నామన్నారు వచ్చే నెల 7 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ ఆగస్టు ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేతి మగ్గాలున్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలున్న వారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదే రోజు త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేయనున్నామన్నారు. గడిచిన ఎన్నికల ముందు చేనేతలకు ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబోతున్నామన్నారుచేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ఇప్పటికే ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల అమ్మకాలు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆప్కో షో రూమ్ లున్నాయని, మరిన్ని షో రూమ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆప్కో షోరూ మ్ ల ఏర్పాటుతో చేనేత ఉత్పత్తులు మరింత పెరిగే అవకాశముందని, దీనివల్ల నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు.






## ఖరీఫ్ పంటల సాగు అంతంత మాత్రమే..!

- వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కరువు రైతులు
- డివిజన్‌లో 55,147 హెక్టార్లకు ఇప్పటిదాకా సాగైంది 9,473 హెక్టార్లే
- సమయం మించిపోతుండటంతో ప్రధానపంట వేరుశెనగ సాగుపై నిరాసక్తత
- నెలాఖరులోగా భారీ వర్షాలు కురవకపోతే ప్రత్యాన్మాయ పంటలే శరణ్యం



వెలిగొండవద్ద పంట పెట్టడం కోసం దుక్కి దున్ని సిద్ధం చేసిన భూమి

ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త

ఈ ఏడాది ఖరీఫ్ పంటల సాగు గణనీయంగా తగ్గే పరిస్థితులు కనబడుతున్నాయి. జూన్ నెలలో ఖరీఫ్ పంట కాలం ప్రారంభంకాగా నెలన్నర రోజులు గడిచిపోతున్నా పంటల సాగుకు అనుకూలమైన వర్షాల జాడే లేకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. పంటకాలం ప్రారంభంలో రుతుపవనాల రాకతో వర్షాలు బాగానే కురిసినా ఆ తరువాత నిత్యం ఆకాశం మేఘావృతం అవుతున్నా సాగుకు అనుకూలమైన వర్షాల జాడే లేకపోవడంతో రైతులు నిత్యం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూసే పరిస్థితులు దాపురించాయి. ఈ నెలాఖరులోగా భారీ వర్షాలు కురవకపోతే ప్రధాన పంట వేరుశెనగ సాగు మరింత తగ్గిపోయే పరిస్థితులు కనబడుతుండగా ప్రత్యాన్నాయ పంటల సాగే శరణ్యమని రైతులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే...

మిగతా 4లో...

## కేంద్రంలో మోదీ,రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కలయిక అభివృద్ధికి మార్గం..!

- నాయకుడిగా కాదు...సేవకుడిగా ఇంటికొచ్చాను పాదయాత్రలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి





పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సత్యకుమార్

ధర్మవరం, జూలై 13 (ప్రభాతవార్త)

దేశంలో ప్రధాని మోది, రాష్ట్రంలో సీఎం చం ద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కలయికతో అభివృద్ధికి మార్గం ఉంటుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో 21.22 వార్డులలో మంత్రి సత్యకుమార్యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడు చాలా మంది ఇంటిపట్టా ఇచ్చారు స్థలం ఎక్కడుందో తెలియదని చెబుతున్నారన్నారు. హౌసింగ్, సచివాలయ సిబ్బందిని పిలిచి స్థలాలను గుర్తించి ఎవరు ఏ ఆప్షన్ కింద ఉన్నారో స్పష్టంగా రికార్డు చేయమని మంత్రి ఆదేశించారు. అమృత్ జలజీవన్ పథకంలో గతంలో మంజూరైన ట్యాంకుల

మిగతా 3లో...

## 130 మంది పేద విద్యార్థులకు రూ. 12 లక్షలు

- మీ సేవలు ఆంధ్రప్రదేశ్ కే ఆదర్శం - ఈడిగ సంఘంపై ప్రశంసలు




సంఘం వెబ్ సైట్ ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి



విద్యార్థులకు నగదు ప్రధానం

హిందూపురం జులై 13 ప్రభాతవార్త



ప్రసంగిస్తున్న సీనియర్ నేత రామకృష్ణప్ప

హిందూపురం ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కే స్ఫూర్తిదాయకంగా నిలిచాయని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గురుమూర్తి తదితర ముఖ్య అతిధులు ప్రశంసల జల్లు కురిపించారు. సంఘం సీనియర్ నాయకులు జి. రామ కృష్ణప్ప, ఆదిమూర్తి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సదస్సుకు సంక్షేమ సంఘం అధ్యక్షులు గిరి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సంఘానికి చెందిన ఎందరో పెద్దలు చేసిన కృషి వల్ల నేడు ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన ఈడుగల కులస్తుల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రతిభ అవార్డులను సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. కె.ఇ. ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సంకల్ప బలంతో చదవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని సూచించారు. ఎన్టీఆర్ ప్రాతినిథ్యం వహించిన హిందూపురానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని బాలయ్య ఎమ్మెల్యేగా ఇక్కడ ఉండడం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరం అని అన్నారు. గురుమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గీత కార్మికుల శ్రేయస్సుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాల తో ఆదుకుంటున్నారన్నారు. సమావేశంలో సంఘం సీనియర్ నేత జి.రామకృష్ణప్ప మాట్లాడుతూ పేద విద్యార్థులకు భారీ ఎత్తున నగదు ప్రోత్సాహకాలు ఇస్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ. 10 లక్షలు ఇచ్చేందుకు ముందుకు రావడం, అడ్వాన్సుగా ఎమ్మెల్యే పిఎ శ్రీనివాసరావు రూ. లక్ష అందివ్వడం ఎంతో హర్షణీయమని కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ముఖ్య అతిధులు, కమిటీ ప్రతినిధులు ప్రసంగిస్తూ సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఉపాధ్యక్షులు గురు ప్రతాప్ గాంధీ సంఘం వెబ్ సైట్ ను ముఖ్య అతిథుల చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ నందు శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అత్యధిక మార్కులు సాధించిన మొత్తం 130 మంది విద్యార్థులకు రూ. 12 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 32 వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జి.ఆర్. హరినాథ్ గౌడ్, టిడిపి రాష్ట్ర సాధికారత సంఘం వేణుగోపాల్, ఈడిగ ఉద్యోగస్తుల రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం, బిజెపి రాష్ట్ర నాయకులు హరికృష్ణ గౌడ్, రిటైర్డ్ డిఇఓ మునయ్య, శ్రీనివాస్ గౌడ్ తోపాటు దేమకేతపల్లి వెంకట నారాయణ, దేవేంద్రప్ప, మాజీ అధ్యక్షులు పుల్లారెడ్డి, సంఘం కార్యదర్శి వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, కార్యదర్శి లక్ష్మీపతి, సర్పంచ్ తిరుమలేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్ మల్లికార్జున, నారాయణస్వామి, రవీంద్ర గౌడ్ సంతెబిదనూరు శ్రీనివాసులు, గోపీనాథ్, ఆనంద్, సోము, కళ్యాణదుర్గం వెంకటస్వామి, మంజునాథ్ తదితరులతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఈడిగ కులస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## ప్రజల ముందుకు...మేనిఫెస్టో మోసాలు..!!

- చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..

క్యూఆర్ కోడ్ స్కాన్‌లో ప్రజలను భాగస్వామ్యం చేద్దాం

- గోరంట్ల మండలం వానవోలులో వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్




క్యూఆర్ కోడ్ కరపత్రాలు విడుదల చేస్తున్న మాజీమంత్రి

గోరంట్ల, జూలై 13 ప్రభాతవార్త

గోరంట్ల మండలం వానవోలు పంచాయితీలో వైసిపి కుటుంబసభ్యులతో కలిసి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉషశ్రీచరణ్‌తో పాటు మాజీ బోయ కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర్ శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి పాలసముద్రం ఫక్రుద్దీన్, బూదిలి దేశాయి శ్రీనివాసరెడ్డి, ఎంపిపి ప్రమీలమూర్తి, వానవోలు సర్పంచు శ్రీరాములు, రాజేంద్రప్రసాద్, నారప్పతో పాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి ఏడాది కావస్తున్నప్పటికీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి వాటిని కప్పిపుచ్చుకునేందుకు సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు ఫ్రీ బస్సు అని, నేత కార్మికులకు 200 నుండి 500 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అని, నిరుద్యోగులకు భృతి అని, 18 ఏళ్ల నిండిన వారికి ప్రత్యేక పారితోషం అని ఇలా ఇంకా ఎన్నో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ఇప్పుడు మాత్రం ప్రజలను నట్టేట ముంచారని ఆరోపించారు. అనంతరం పార్టీ పేరుతో ముద్రించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేస్తూ వాటిని ప్రతి ఇంటికి అందచేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాల గురించి వివరించాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల

మిగతా 4లో...

## మాజీ ఎమ్మెల్యే వి.కె సతీమణి పార్వతమ్మ మృతి

- నేడు అనంతపురంలో అంత్యక్రియలు
- ఘనంగా నివాళులర్పించిన నాయకులు, అభిమానులు



వికె పార్వతమ్మకి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు



వీకే పార్వతమ్మ (ఫైల్ ఫోటో)

అనంతపురం, జూలై 13 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు గుత్తి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ వి.కె.ఆదినారాయణరెడ్డి సతీమణి వికె పార్వతమ్మ(101) అనంతపురం నగరంలోని మెదటి రోడ్డు స్వగృహములో ఆదివారం తుది శ్వాస విడిచారు. వికె సతీమణి పార్వతమ్మ వికె సమకాలికులు మినహా సిపిఐకి సంబంధించిన ప్రతి ఒక్కరూ అమ్మా అని ఆప్యాయంగా పిలిచేవారు. సిపిఐ సీనియర్ నేత, దివంగత వికే ఆదినారాయణరెడ్డి కోసం సిపిఐకి చెందిన వారైన లేక ఇతరులైన గతంలో ఇంటికి వెళ్లితే అందరిని గౌరవించే సాంప్రదాయం పార్వతమ్మ అమ్మది అని పలువురు నేతలు, కార్యకర్తలు చెబుతున్నారు. వికె ఆదినారాయణ రెడ్డి ఇంటిలో సిపిఐ సమావేశాలు జరిగిన సందర్భంలో హాజరైన వారందరికి మర్యాదలో ఏ లోటు వుండేది కాదు. పార్వతమ్మ మృతి పట్ల సిపిఐ అగ్ర నేత నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జగదీష్, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె సేవలను కొనియాడారు. వైసిపి, టిడిపి, సిపిఎం పార్టీల నేతలతోపాటు పలు ప్రజాసంఘాల నేతలు కూడా పార్వతమ్మ సేవలను కొనియాడారు. కాగా వికే ఆదినారాయణరెడ్డి సతీమణి పార్వతమ్మ అమ్మ మృతి చెందారు అన్న విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు వారి ఇంటికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్,

మిగతా 3లో...

# కదిరిలో.. భూ కబ్జా దారులపై చర్యలేవీ..?



ప్రభుత్వ భూమిలో అక్రమంగా పునాదులు వేసిన కబ్జా దారులు

- విచారణకు ఆదేశించి రెండు నెలలు అవుతున్నా.. నివేదిక అందజేయని రెవెన్యూ సిబ్బంది..
- సర్వే నెంబర్ 1713,1769,1770,83,96లలో కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసి నకిలీ పట్టాలు
- ఆర్డీఓ ఆదేశించినా.. అమలుకు నోచుకొని 145 సెక్షన్
- నివేదికలను తారుమారు చేయాలని రెవెన్యూ సిబ్బందిపై ఒత్తిడి..!

కదిరి, జులై 13 ప్రభాతవార్త

పట్టణంలో పేదవాడు ఉండడానికి నిలువు నీడ లేక నెల నెల వేలకు వేలు ఇంటి అద్దెలు చెల్లించలేక రోజురోజుకు ధరలు పెరుగుతున్న నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయలేక పిల్లలను చదివించుకోలేక కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ఉండడానికి కాస్త జాగా మంజూరు చేయండి మహాప్రభు అంటూ కాళ్ళు అరిగేలా రెవిన్యూ కార్యాలయాల చుట్టూ పదేపదే ప్రజలు తిరుగుతున్నా..పట్టించుకునే నాథుడు కరువు. అదే పలుకుబడి ఉన్నవారో.. రాజకీయ పార్టీ నాయకులో.. తమను ఎవరు ఏమంటారన్న ఏమి చేస్తారులే..అన్న ధీమాతో కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు దోచేస్తున్నా.. మరోపక్క కొందరు రెవెన్యూ అధికారులు సిబ్బంది సైతం వారి అడుగులకు మడుగులెత్తుతూ ప్రభుత్వ స్థలాలు సైతం ఎక్కడున్నాయో గుర్తించి సర్వే నెంబర్లను వారేకి చెబుతూ కబ్జా దారులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద ప్రజలకు సెంటు జాగా ఇవ్వాలంటే సవాలక్ష కారణాలు చెబుతూ

మిగతా 4లో...




02ATP13_02ATP13.qxd 13-07-2025 PM 11:17 Page 1



## కొల్హాపురి మహాలక్ష్మి కలిశ విగ్రహ ప్రతిష్టాపన చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



పూజల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులని సన్మానిస్తున్న దృశ్యం

**అగళి, జులై 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మధూడి గ్రామంలో కొల్హాపురి మహాల్ఇ్మ అమ్మవారి కలిశ స్థాపన, నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హ్యాజరై దేవి ఆశీస్సులను పొందారు. గ్రామస్తులంతా కలిసి కట్టుగా కొల్హాపురి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, కళిశ స్థాపనతోపాటు దేవాలయాన్ని పునఃనిర్మించారు. గత రెండు రోజులుగా హోమాది కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని మహిళలంతా విశేష సంఖ్యలో కలిశాలను ఏర్పాటు చేసి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరై కలిశ స్థాపన, విగ్రహ ప్రతిష్టాపన అనంతరం దేవుని గుడిపై ఎక్కి కలిశాన్ని మొక్కుకుని కొల్హాపురిమహాలక్ష్మి ఆశీస్సులను పొదారు. ఆలయ అర్చకులు, టిడిపి నాయకులు తీర్థ ప్రసాదాన్ని అందజేయడంతోపాటు, దుశ్శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ సర్పంచు కల్లప్ప, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శిల్ప కెంచు యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, సింగిల్ విండో అధ్యక్షులు శివకుమార్, మాజీ ఎంపిపిలు బసవరాజు, నరసింహప్ప, శివకుమార్, టిడిపి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, గురునాథ్, రాజ్‌గోపాల్, నారాయణప్ప, నరసింహమూర్తి, షౌకతలి, నరసింహరాజు, గిరీష్, రెడ్డి, హనుమప్ప, రాజప్ప, పుట్టప్ప పాల్గొన్నారు.

## ఏడు నెలలు గడిచిన అందని బిల్లులు!

**- వడ్డీ చెల్లించలేని దుస్థితిలో గుత్తేదారులు**

**అమరాపురం జూలై 13 ప్రభాతవార్త**



సీసీ రోడ్డు వేసిన దృశ్యం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్ల నిర్మాణం చేయడానికి దాదాపు మూడు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. అయితే ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు ఉత్సాహంగా ఉన్న గ్రామాల్లోని నాయకులు అభివృద్ధి పనులను చేపట్టాలని ఉద్దేశంతో సీసీ రోడ్లను ప్రతి గ్రామంలోనూ వడ్డీకి అప్పులు తీసుకుని వచ్చిత్వరితగతిన వేశారు. కానీ సీసీ రోడ్ల నిర్మాణం చేసి ఏడు నెలలు గడిచిన ఇప్పటిదాకా బిల్లులు అందకపోవడంతో నాయకులు అయోమయానికి గురి అయినారు. మండల వ్యాప్తంగా 37 గ్రామాలలో దాదాపు మూడు కోట్ల రూపాయలకు 7753 మీటర్లు సిసి రోడ్డును నిర్మాణం చేశారు. ఇప్పటిదాకా బిల్లుల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొన్నట్లు వాపోతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల దృష్టికి కూడా తీసుకెళ్లారు. బిల్లులు పనులు పూర్తి చేసి ఏడు నెలలు గడిచినా కూడా బిల్లులు విడుదల కాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పులి కుంట గ్రామం నందు సిసి రోడ్డు నిర్మాణమునకు పది లక్షల రూపాయలు మంజూరు చేయడంతో 262 మీటర్లు వేసి బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేని దుస్థితిలో ఉన్నట్లు రాజు యాదవ్ రావేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా సిసి రోడ్డు నిర్మాణం చేసి బిల్లులు కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరి ఆవేదన ఇలానే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం సిసి రోడ్ల బిల్లులను విడుదల చేసి న్యాయం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు



కరపత్రికల పంపిణీ దృశ్యం

**అమరాపురం జూలై 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హేమావతి పంచాయితీ గూనేహళ్లి గ్రామములోని 28వ పోలింగ్ బూత్ పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఆదివారం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజ్ ఆధ్వర్యంలో హేమవతి పంచాయతీ టిడిపి నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి ,టిడిపి సీనియర్ నాయకులు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, దాదా పీర్, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు సీనియర్ నాయకులు దయానంద్, సుజాత, ఓబుల రాజు ,రామచంద్రప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ గౌదరంగప్ప, తిప్పేస్వామి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందాయని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమం పేద ప్రజల కోసమే చేపట్టుతున్నట్లు వారు వివరించారు.

## రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులకు ప్రజల సమస్యల మొర



సమస్యలను వింటున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, జులై 13 ప్రభాతవార్త**

అగళి మండలంలో సుడిగాలి పర్యటన చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ జడ్పి ఛైర్మన్, యాక్టిక్ మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పని చేసిన గుండుమల తిప్పేస్వామికి అగళి మండల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని మొర పెట్టుకున్నారు. రేషన్‌కార్డులు, భూ సమస్యలు, ఇళ్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు లైన్లు లాగడం, లాంటి సమస్యలను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి ప్రజలు తీసుకుపోగా వాటిని సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## చేనేత శాఖలో మంత్రి సవిత బ్రాండ్

**- మంత్రి సవితమ్మ శాఖకు అవార్డుల వరద**



మంత్రిని సన్మానిస్తున్న చేనేత నాయకుడు నిమ్మల శ్రీధర్

**గోరంట్ల, జులై 13 ప్రభాతవార్త**

పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రిగా సవితమ్మ నిర్వహిస్తున్న చేనేత జౌళి శాఖకు 7 అవార్డులు రావడంపై గోరంట్ల దేవాంగ సామాజిక వర్గ నేత, కార్మిక నేత నిమ్మల శ్రీధర్ ఆదివారం మంత్రి సవితమ్మను పూల మాలలు, బొకేలు అందచేసి శాలువాలతో సన్మానించి అభినందించారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ కింద తయారవుతున్న ఉత్పత్తుల్లో కేవలం చేనేతకే ఏడు అవార్డులు రావడం గర్వకారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో నమ్మకంతో సవితమ్మకు చేనేత శాఖ అప్పగించారని అప్పగించిన బాధ్యతలకు వంద శాతం మంత్రి సవితమ్మ న్యాయం చేసింది అనేదానికి ఈ అవార్డులు ఒక నిదర్శనమని నిమ్మల శ్రీధర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో హెమ్మనూరు బ్రదర్స్



ప్రత్యేక పూజల్లో హెమ్మనూరు బ్రదర్స్

**గోరంట్ల, జులై 13 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలోని కొండాపురం గ్రామంలో శివరామ్ ఫౌండేషన్ చైర్మన్, వైసిపి నియోజకవర్గ నాయకులు హెమ్మనూరు సుదర్శన్‌శర్మ, సోమశేఖర్‌శర్మ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మొహర్రం వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. పది రోజులు క్రితం ప్రారంభమైన వేడుకలను ఆనందోత్స వాలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. గ్రామంలో మొదటి రోజు ప్రత్యేక ప్రార్థనలు చేసి గుండాన్ని తవ్వి పీర్లను అలంకరించారు. మసీదుల్లో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. గ్రామంలో రాత్రి వేళ మహిళల ఆటపాటలతో బొడ్డెమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారు. హిందువులు, ముస్లీంలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడి పాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌శర్మ, సోమశేఖర్‌శర్మ ప్రత్యేకంగా అలావ్ తొక్కి గ్రామ ప్రజలను ఉత్తేజ పరస్తూ గ్రామ ప్రజలను ఆకర్షించారు. తెల్లవారుజామున మొహర్రం వేడుకల్లో భాగంగా పీర్లు గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారిపొడవునా నీరుపోసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి రోజు రాత్రి డప్పుచప్పులతో నృత్యాలు చేస్తూ, గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. ఆఖరు రోజు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి షర్బత్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం పంచాయతీ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మహిళలు, పిల్లలు, యువకులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి 50 వేలు విరాళం

**లేపాక్షి, జూలై 13 ప్రభాతవార్త**



విరాళం మొత్తాన్ని అందచేస్తున్న జనార్ధన్

లేపాక్షి మండలంలోని బిసల మానేపల్లి గ్రామంలో నూత నంగా నిర్మిస్తున్న రామాల యం నిర్మాణానికి బెంగళూరుకు చెందిన బూరుదుగుంట జనార్ధన్ 50 వేల రూపాయల విరాళాన్ని అంద చేశారు. భజన మందిర స్థానం లో దాతల సహకారంతో గ్రామ స్తులు కమిటీగా ఏర్పడి శ్రీరాముని ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నెలాఖరున రామాలయం ప్రారంభోత్సవానికి కమిటీ సభ్యులు సన్నా హాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో బూరుదుగుంట జనార్ధన్ కమిటీ సభ్యులు ప్రభాకర్, రాజశేఖర్, వెంకటాచారి, మూర్తిలకు 50 వేల రూపాయలను అందచేశారు.

## గ్రీన్ అంబాసిడర్ మంజునాథ్ మృతి

**అగళి, జులై 13 ప్రభాతవార్త**



మృతిచెందిన మంజునాథ్

మండల కేంద్రమైన అగళిలో వీధుల్లోని చెత్తను తెలవారకనే ఎత్తి వేయడం, ఒక చోట మహిళలు వేసిన చెత్తను ట్రాక్టర్‌లోకి వేసుకుని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి తీసుకుపోయే గ్రీన్ అంబాసిడర్ మంజునాథ్ తీవ్ర జ్వరం రావడంతో చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం తుమకూరులోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. నిరుపేద వైద్యచికిత్సల కోసం డబ్బులు లేనందున సదరు విషయాన్ని కార్యదర్శి రంగనాథ్ గ్రూపుల్లో సమాచారం ఇవ్వగా ఎంపిపి రేణుకా కామరాజు 10వేలు ఆర్థిక సహాయాన్ని, పెనుకొండ డివిజన్ పంచాయితీ అధికారి శివనారాయణరెడ్డి 10వేలు ఆర్థిక సాయం అందించారు. అగళి పంచాయితీ కార్యదర్శి రంగనాథ్ 5వేలు ఆర్థిక సహాయం, సచివాలయంలో పని చేసే చంద్ర 1000 ఆర్థిక సహాయం అందించారు. మంజునాథ్ మృతిని ఎవరు ఆపలేక పోయారు. అతని వయస్సు 38 సంవత్సరాలు. భార్య పిల్లలు ఉన్నారు. ఇతని మృతికి ఎంపిపి రేణుకా కామరాజు, జడ్పిటిసి ఉమేష్, డీలర్ రాజన్న, శిగనాగప్ప, బసవరాజు, సచివాలయ సిబ్బంది రంగనాథ్, రవి, ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ నివాళులు అర్పించి అతని సేవలు మరువలేనివని మంజునాథ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

## పీహెచ్సీకి అందుబాటులో లేని 108 వాహనం

**- మరమ్మతు పేరిట తీసుకెళ్లి కనుమరుగు**

**అమరాపురం జులై 13 ప్రభాతవార్త**

కర్ణాటక ప్రాంత సరిహద్దులో ఉన్న అమరాపురం మండలంలో అమరాపురం మరియు హేమావతి పిహెచ్సి లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఎటు వెళ్లిన 40 కిలోమీటర్ల దూరంలో అత్యవసర చికిత్సలకు వెళ్లాల్సి ఉండడంతో ప్రభుత్వం అమరాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేకంగా 108 వాహనాన్ని కేటాయించింది. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే 108 వాహనాన్ని మరమ్మతు పేరిట అనంతపురం నకు తీసుకెళ్లి రెండు నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు సంబంధిత కంపెనీ అధికారులు 108 వాహనాన్ని అమరాపురం మండలానికి కేటాయించకపోవడం ద్వారా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కూలి పనులు చేసుకుని జీవించే సామాన్య ప్రజలు అత్యవసర వేళలో వేలాది రూపాయలు వెచ్చించి ప్రవేట్ వాహనాలను చేసుకుని అత్యవసర వైద్యం చికిత్సల కోసం వెళ్లలేక ప్రాణాలు గాలిలో కలిసే పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుతం 108 వాహనానికి సమాచారం అందిస్తే దాదాపు 40 కిలోమీటర్ల దూరం నుండి వాహనం అమరాపురానికి వచ్చి వెళ్లేలోపే జరగరాని అగత్యాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అమరాపురం మండలానికి 108 వాహనాన్ని కేటాయించాలని ముఖ్యంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలంటూ మంత్రికి వినతిపత్రం



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నూతన షిఫ్ట్ ఆపరేటర్లు

**ధర్మవరం, జూలై 13(ప్రభాతవార్త)**

2019 నుండి 33/11కేవీ సబ్ స్టేషన్లో నియమింప బడిన నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ కు షిఫ్ట్ ఆపరేటర్లు ఆదివారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2500 మందికి పైగా షిప్ ఆపరేటర్లగా నియమింపబడ్డామని, మాకు పాత ఆపరేటర్ల వేతనాలు వర్తిం పచేయకుండా గత ప్రభుత్వం ఏపీసీఓఎస్ జీఎం ఎస్ నెంబరు 151ద్వారా వేతనాలు నిర్ణయించడంతో ప్రస్తుతం రూ.18,500 మాత్రమే వేతనం వస్తుందని ఆపరేటర్లు మంత్రికి విన్నవించారు. పాత ఆపరేటర్లకు రూ.27,953 వేతనం వస్తుం దని, మాకు వారికి రూ.10వేలు తేడా ఉందన్నారు. ఒకే సబ్స్టేషన్లో ఒకే రకమైన డ్యూటి చేస్తున్న ఆపరేటర్స్ మధ్య వేతన వ్యత్యాసం సరిచేయాలని సుప్రీం కోర్టుతీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఆపరేటర్లు మం త్రికి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. గత ప్రభుత్వంలో మంత్రులు, అధికారుల చుట్టు తిరిగిన సమస్యను పరిష్కరించలేదన్నారు. 2018లో సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు వేతనాలు పెంపు విషయంలో కొత్త, పాత అనే తారతమ్యం లేకుండా అందరికి ఒకే వేతనం పెంచేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందనివారు గుర్తుకు చేశారు.

## జిల్లా మహాసభలకు విరాళాలు సేకరణ



గ్రామాలలో విరాళాలు సేకరిస్తున్న సిపిఐ నాయకులు

**బత్తలపల్లి,జులై 13 ప్రభాతవార్త**

సిపిఐ జిల్లా మహాసభలకు వివిధ గ్రామాలకు చెందిన సిపిఐ సానుభూతి పరులు వివిధ వర్గాల వారు విరివిగా విరాళాలు అందజేస్తున్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో సిపిఐ నాయకులు విరాళాల సేకరణకు వెళ్లడంతో రాఘవంపల్లి గ్రామం నుండి రూ,8వేలు నగదు,రెండు ప్యాకెట్లు బియ్యం, ఈదులముస్టూరులో పది ప్యాకెట్లు బియ్యము,రూ, 15వేలు నగదు, వేల్పుమడుగు గ్రామంలో రూ,12వేలు నగదు అందజేసినట్లు సిపిఐ నాయకులు పేర్కొన్నారు. పోట్లమర్రి గ్రామం నుండి రూ, 6వేలు నగదు,రెండు బస్తాలు బియ్యం, వెంకటగారిపల్లి గ్రామం నుండి రూ,24వేలు నగదు, రెండు బస్తాల బియ్యం, లింగారెడ్డిపల్లి గ్రామం నుండి రూ,8100 నగదు,ఒక బస్తా బియ్యం అందినట్లు నాయకులు తెలిపారు. విరాళాల సేకరణలో కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య,సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్,దళితహక్కుల పోరాట సమితి జిల్లా అధ్య క్షులు సాకే రామకృష్ణ, సహాయ కార్యదర్శులు సిపిఐ మండల సహాయ కార్య దర్శులు గోగుల చిన్న పెద్దన్న,మండల సహాయ కార్యదర్శులు సాకే ఓబులేసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బత్తల నాగభూషణ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి సత్యప్ప, కార్యవర్గ సభ్యులు, గుండాల ఓబిలేసు,రమీజా, జయమ్మ,ఎస్ నారాయణ, హోసూరప్ప,పూజారి రామాంజనేయులు,ఎర్ర భూమి కేశవరెడ్డి,సాకే నారాయణ,యేసు రత్నం, పెద్దన్న,ఎం గంగాధర్,ఏం ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న టూటౌన్ సీఐ రెడ్డప్ప

**ధర్మవరం, జూలై 13(ప్రభాతవార్త)**

పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించిన, ప్రజలకు ఇబ్బందులు కల్గించేలా ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టూటౌన్ సీఐ రెడ్డప్ప రౌడీషీటర్లకు హెచ్చరించారు. ఆదివారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. వార్డుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతం గాజీవించాలని, శాంతిభద్రతలకు ఇబ్బందులకు కల్గించరాదన్నారు. ముఖ్యంగా రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచామనిమీ ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామన్నారు. సత్ప్రవర్తనతో మెలిగి ప్రశాంత జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ద్రోణాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పట్టవా...!

**- 17వ రోజుకు ఇంజనీరింగ్ కార్మికుల రిలేనిరాహారదీక్షలు...!**



మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలేదీక్షల్లో పాల్గొన్న ఇంజనీరింగ్ కార్మికులు

**ధర్మవరం, జూలై 13(ప్రభాతవార్త)**

మా సమస్యల పరిష్కారం కోసం గత 17 రోజులుగా రిలేనిరాహార దీక్షలు చేపడుతున్న ప్రభుత్వానికి, అధికారులకు పట్టవా అని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికసంఘం పట్టణ అధ్యక్షుడు బొగ్గునాగరాజు కార్యదర్శి బాబులు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ఆదివారం రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమస్యలపై దీక్షలు చేపడుతుంటేమా పై కనీసం కనికరం కూడా చూపలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు గత ఏడు సం వత్సరాల నుండి సమ్మెలు, ధర్నాలు, నిరసనలు తెలియజేస్తూ జీతాలు పెంచాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలను డిమాండ్చేసు న్నామన్నారు. అడిగిన ప్రతి సారి కాలయాపన చేయడం తప్పా న్యాయం జరగలేదన్నారు.

## మంగళ ,శుక్రవారం అందుబాటులో మహిళ డాక్టర్

**అమరాపురం జూలై 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం మహిళ డాక్టర్ భారతి అందుబాటులో ఉంటారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అంబరీష్ బాబు తెలిపారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా వైద్యాధికారిణి ఫైరోజాబేగం ఆధ్వర్యంలో మహిళా డాక్టర్ ను మంగళ వారం, శుక్రవారం వారానికి రెండు రోజులు ఈ ప్రాంతంలోమహిళల ఆరోగ్య సమస్యల పట్ల మహిళా డాక్టర్ అవసరమని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఫ్యాక్షన్ సినిమాల్లో విలన్ తరహాలో వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు...!

**- సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పరిటాలశ్రీరామ్**



కరపత్రాలను ఆందజేస్తున్న పరిటాలశ్రీరామ్, నాయకులు

**ధర్మవరం, జూలై 13(ప్రభాతవార్త)**

ఫ్యాక్షన్ సినిమాల్లో విలన్ తరహాలో వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పట్టణంలోని పాయినగర్ లో ఆదివారం నాయకులతో కలిసి పరిటాల శ్రీరామ్ సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్లి ఏడాదికాలంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. కరపత్రాలను ప్రజలకు చూపుతూ ఇందులో ఏ పథకమైనా రాలేదా అని ఆరాతీశారు. కాలనీవాసులు కొన్ని సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకురాగా వెంటనే సచివాలయ సిబ్బందిని పిలిపించి వీటికి పరిష్కారం చూపాలని సూచించారు. కొన్ని కారణాల వల్ల సంక్షేమపథకాలు రాలేదని చెప్పగా వాటిని సంబంధిత అధికారుల దృష్టికితీసుకెళ్లి పథకాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని కత్తేకొట్టాల గ్రామానికి చెందిన బన్నెల కళ్యాణ్ కు ప్రభుత్వం నుంచి పరిటాలశ్రీరామ్ మంజూరు చేయించిన రూ.7 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును కూడా అందజేశారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ....ఏడాది పాలనపై ప్రజల్లో సంతోషం కనిపిస్తోందనానరు. వైసీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను ఎలా భయభ్రాంతులకు గురిచేశారో ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేసి ఎలా వ్యవహరించారో ఇప్పుడు కూడా అదే దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. తాజాగా పేర్నినాని వ్యాఖ్యలు మాతోపాటు వారి సొంత పార్టీ నేతలను కూడా రెచ్చగొట్టేలా చేశారన్నారు. ఈ వ్యాఖ్యల వల్ల వైసీపీ కార్యకర్తలు గొడవలు పడితే ఆ తరువాత వచ్చే కేసులు ఎవరుభరిసా రన్నారు. బహిరంగంగా నరుకుతాం, కొడతాం అంటూ వ్యాఖ్యలు చేస్తుంటే పరిస్థితులు ఎక్కడికి దారితీస్తాయన్నారు. టీడీపీ శ్రేణులు ఇవన్నీ పట్టించుకోకుండా నాలుగేళ్ల పాటు ప్రజలకు మంచి చేయడంలోనే ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామని పరిటాలశ్రీరామ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్రకార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లిమహేశ్ చౌదరి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, టీడీపీ నాయకులు పణికుమార్, మద్దిలేటి, భీమనేని ప్రసాదానాయుడు, మాధవరెడ్డి, బొట్టుకిష్ట, జింకలరాజన్న, చీమల రామాంజి,అడ్రామహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న రోటరీ క్లబ్ సభ్యులు

**ధర్మవరం రూరల్ జూలై 13 ప్రభాతవార్త**

పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే మాలక్ష్యమని రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుగా ఉన్నత పాఠశాల ఆవరణములో రోటరీ క్లబ్, ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఉచిత కంటి వైద్య శిబిరానికి 143 మంది కంటి రోగులు పాల్గొనడం జరిగిందని అందులో 114 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరము రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రిబెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కలవల సుకన్య జ్ఞాపకార్థం భర్త కలవల మురళీధర్, వారి కుటుంబ సభ్యులు దాతలగా వ్యవహరిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వారికి కృతజ్ఞతలను తెలుపుతూ, దాతలను, కంటి వైద్యులను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్, రమేష్ బాబు, రామకృష్ణ, శివయ్య, కొండయ్య, శ్రీనివాసరెడ్డి, అంబికా, కృష్ణమూర్తి, బండారు వెంకటాచలం, సుదర్శన్ గుప్తా, డాక్టర్ నరసింహులు, పెద్దారెడ్డి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు సుమలత, కార్యదర్శి లక్ష్మి, రాజేశ్వరి దేవి పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి ఆకస్మిక మృతి

**బత్తలపల్లి, జూలై 13 ప్రభాతవార్త**



వాసంతి (ఫైల్‌ఫోటో)

బత్తలపల్లి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి వాసంతి ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు వాసంతి(47) శనివారం రాత్రి తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు అనంతపురం తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిపారు. వాసంతి బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందినట్లు తెలిపారు. మండలంలోని ఎర్రాయపల్లి అంగన్వాడీ వర్కర్ గా పనిచేస్తున్న వాసంతి బత్తలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిఐటియు ప్రధాన కార్యదర్శిగా ఉంటూ అందరితోనూ కలిసిమెలిసి ఉండేదన్నారు. అటువంటి వాసంతి మృతిదనం పట్ల పలు అంగనవాడి కార్యకర్తలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతి చెందిన వాసంతి కి భర్తతోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వాసంతి అంతక్రియలు సోమవారం ఉదయం స్వగ్రామంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కారు - ద్విచక్ర వాహనం ఢీ

**గోరంట్ల, జులై 13 ప్రభాతవార్త**



గాయపడిన అశోక్

గోరంట్ల మండలంలోని కాగానిపల్లి వద్ద గల నాలుగు రోడ్ల కూడలిలో కారు - ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని బి.గొల్లపల్లి గ్రామానికి చెందిన అశోక్‌కుమార్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో వెళుతుండగా కదిరి నుండి బెంగళూరుకు వెళుతున్న కారు ఢీ కొనడంతో అశోక్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో వెంటనే ఢీ కొట్టిన కారు యజమాని తన కారులో గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో తరలించారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులు నమోదుచేస్తాం

**ధర్మవరం, జూలై 13(ప్రభాతవార్త)**

పట్టణంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలలో బహిరంగప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 11 మందిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా మట్కా, గుట్కా అసాం ఘిక కార్యక్రమాలు చేపడుతుంటే సమాచారం అందించాలని, సమాచారం అందిం చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సీఐతెలిపారు. 6305800429 నెంబర్కు పోన్ చేయాలని సీఐ సూచించారు. అదేవిధంగా పట్టణంలోని శాంతినగర్ ట్యాంకు కింద పేకాట ఆడుతున్న నలుగురి అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3550 నగదును స్వాధీనం చేసుకోవడంజరిగిందని సీఐ తెలిపారు.

03ATP13_03ATP13.qxd 13-07-2025 PM 11:45 Page 1



## అధిక వడ్డీల దౌర్జన్యాలు అరికట్టండి
### - ఆత్మహత్యలు వద్దు న్యాయపోరాటం చేద్దాం సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త

పేద ప్రజలను జలగల్ల పట్టిపీడిస్తున్న అధిక వడ్డీ వ్యాపారస్తుల దౌర్జన్యాలు అరికట్టాలని అధిక వడ్డీల వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం ఆర్ బి అతిథి గృహంలో అధిక వడ్డీల వసూళ్ల కోసం చేస్తున్న దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు ఆపాలని సమావేశం నిర్వహించారు. అవసరాలు నిమిత్తం చేసిన అప్పులకు వారం, నెల వడ్డీలను అధిక మొత్తంలో వసులు చేస్తున్నారని కట్టలేని పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్తుల అరాచకాలకు పోలీసులు కళ్లెం వేయాలని అలాగే అధిక వడ్డీ ప్రాంతాలను గుర్తించి బాధితులకు భరోసా కల్పించే విధంగా చైతన్యం తీసు కురావడానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి సింగం సదాశివరెడ్డి, కార్యదర్శులు జేఎం భాష, సుగమంచి శ్రీనివాసులు, కోశాధికారి మనోహర్ రెడ్డి, సభ్యులు రాకెట్ల సూర్యనారాయణ, మహమ్మద్ రఫీ, ఏసుపాదం, శివానంద బాధితులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాకే హరి తదితరులు

## ఆదరణ సేవా హోమ్ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ

అనంతపురం కల్చరల్, జులై 13 ప్రభాతవార్త

ఈరోజు అనంతపురం పట్టణంలోని చంద్రయాన్ సేవా సమితి అధ్యక్షులు మోచి చంద్రశేఖర్ గారు ఆజాద్ నగర్‌లో ఉన్నటువంటి ఆద రణ సేవా సమాజ్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించబడుతున్న ఆదరణ సేవా హోమ్‌లో ఉండి చదువుకుంటున్నటువంటి 24 మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో పది మందికి రూ.5000 విలువ చేసే స్కూల్ బ్యాగులను దాత హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గౌరవనీయులు రామ్ సుబ్బారెడ్డి గారు వారి ధర్మపత్ని శ్రీమతి భారతి గార్ల సహకారంతో అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చంద్రయాన్ సేవా సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్, ఆదరణ సేవా హోమ్ నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, శ్రీమతి ముంతాజ్, హోమ్ విద్యార్థులు సాల్గొనడం జరిగింది.





ఆదరణ సేవా హోమ్‌లో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ప్రేమ, పట్టుదల, బాధ్యతల నడుమసాగే అందమైన ప్రేమకథ జయం
### సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు మీ జీ తెలుగులో !

అనంతపురం కల్చరల్, జులై 13 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎల్లప్పుడూ వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకటుకుంటోన్న జీ తెలుగు సరికొత్త సీరియల్ జయంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమ, మోసం, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జయం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా ముందుకు సాగాలో తెలిపే స్ఫూర్తివంతమైన కథతో ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఆకట్టుకునే కథతో రానున్న జయం, జులై 14న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు, మీ జీ తెలుగులో! ప్రముఖ నటుడు శ్రీరామ్ వెంకట్ మాట్లా డుతూ, "జయం ఒక ప్రత్యేకమైన కథ, ఇది ఇప్పటివరకు నేను పోషించిన పాత్రలకు భిన్నమైనది. బాక్సింగ్ కోచ్‌గా రుద్ర పాత్రలో నటించడం నాకు సవాలుగా, అదే సమయంలో ఉత్సాహంగా అనిపించింది. మా నటీనటులు, సిబ్బంది అంకిత భావంతో పని చేస్తున్నారు. ప్రేక్షకులు ఈ ధారా వాహికను తప్పకుండా ఆదరి స్తారని ఆశిస్తున్నాం," అన్నారు. జయం సీరియల్ జులై 14 నుం చి ప్రతి సోమవారం నుంచి శని వారం రాత్రి 8 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సీరియల్ ప్రారంభంతో ఇతర ధారావాహి కల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. జులై 14 నుంచి, చామంతి రాత్రి 8:30 గంటలకు, జగద్ధాత్రి రాత్రి 9 గంట లకు ప్రసారమవుతాయి. దయ చేసి జీ తెలుగు ప్రేక్షకులు గమనించగలరు.




జయం సీరియల్ పోస్టర్

## జావా ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్ పై విజయవంతంగా వర్క్ షాప్

అనంతపురం కల్చరల్,జూలై 13, (ప్రభాతవార్త )

విజిలెంట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జావా ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్ పై ఆదివారం ఒకరోజు ఉచిత వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. అనంతపురంలో ఉన్న ప్రముఖ ఐటీ ట్రైనింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్, బిపిఓ సేవల సంస్థ ఎవిపి విజిలెంట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఒక రోజు ఉచిత వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ వర్క్‌షాప్ అంశం జావా ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పై కేంద్రంగా సాగింది. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉద్యోగాలను ఆశించేవారు, టెక్నాలజీపై ఆసక్తి ఉన్నవారికి ప్రాక్టికల్ అవగాహన కలిగించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్‌షాప్‌లో చర్చించిన ముఖ్యమైన టెక్నా లజీలు విషయానికి వస్తే.. ఫ్రంట్‌ఎండ్ లో హెచ్ టి ఎమ్ ఎల్, సిఎస్ఎస్, బూట్ స్ట్రాప్, జె క్యూరీలను, బ్యాక్‌ఎండ్ లో స్ప్రింగ్ బూట్, స్ప్రింగ్ డేటా జె పి ఏ లను, డేటాబేస్ లో మై సిక్వెల్‌లను చర్చించారు. ప్రోగ్రాం సమ యంలో లైవ్ ప్రాజెక్ట్ డెమోస్, కోడింగ్ సెషన్స్‌తో పాటు ఇంటర్వ్యూలలో ఉపయోగపడే టిప్స్‌ను ట్రైనర్లు అందించారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొనే వారికి రియల్ టైం అనుభవాన్ని కలిగించింది అని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ షాప్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ కూడా ఇచ్చారు. ఇలాంటి ఉచిత వర్క్ షాపులు భవిష్య త్తులో కూడా నిర్వహిస్తామని ఎవిపి విజిలెంట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వెల్లడించింది. వర్క్ షాప్‌లో విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది అని విద్యార్థులు చెబుతున్నా రు. ఈ సంస్థలో సంబంధిత కోర్సుల్లో శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు, విద్యార్థులు ..9840103541 అను సెల్ నెంబర్‌ను సంప్రదించాలని నిర్వా హకులు చెబుతున్నారు. ఈ సంస్థకు సంబంధించి కమలానగర్ లోని పాత ఐసీసీ బ్యాంక్ వెనుక, శ్రీకం ఠం సర్కిల్, అనంతపురం అనే చిరునామాలో సంప్రదించాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.




వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ఇస్తున్న దృశ్యం

## సిఎస్ఈ అధికారుల అలసత్వం వల్లనే ఉపాధ్యాయులకు జీతాలు ఆలస్యం
### - ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 13 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల బదిలీలు జరిగి దాదాపు నెలరోజులు కావస్తున్నప్పటికీ సిఎస్ఈని అధికారులు కేడర్ స్ట్రెంత్ నిర్ధారించి పొజిషన్ ఐడిలు కేటాయించడంలో అలసత్వం వహించడం వలన బదిలీ పొందిన ఉపాధ్యాయులు ఇంతవరకూ జూన్ నెల జీతాలు పొందలేక పోయారు. ఇఎంఐలు కట్టటానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు పేరెంట్ మీటింగ్ గిన్నిస్ రికార్డు మీద ఉన్న శ్రద్ధ ఉపాధ్యాయుల జీతాల మీద లేకపోవడం బాధాకరం.చేసిన పనిని సరిగా చేయలేదని మళ్ళీ తిరిగి చేయాలని లేకపోతే సిఎస్ఈ నుండి ఫోన్ వస్తుంది అని ఉపాధ్యాయులను బెదిరించడం సరైన విధానం కాదు. వారు చేయవలసిన పని సరైన సమయంలో చేయకుండా ఉపాధ్యాయులను మాత్రం ప్రతి పని వెరీ అర్జెంట్, మోస్ట్ అర్జెంట్‌గా అప్‌లోడ్ చేయండి అని మెసేజ్ పెట్టే అధికారులకు జీతాల విషయం అప్రాధాన్యంగా ఉండటం బాధాకరం. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించటం వలన, రకరకాల ట్రైనింగ్ వలన బోధన సమయం హరించుకు పోతోందన్నారు. ట్రైనింగ్ లను కేవలం ఒక్క రోజు మాత్రమే ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా అధికారులు త్వరగా జీతాలు చెల్లించకపోతే అవసరం అయితే ప్రత్యక్ష కార్యా చరణకు దిగుతామని ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సి.రాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.



మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నేతలు

## ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వ విఫలం - సిపిఐ రవీంద్ర

రాప్తాడు, జులై 13 ప్రభాతవార్త

భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాప్తాడు మండల గొందిరెడ్డి పల్లి గ్రామ శాఖ మహాసభ నిర్వహించడం జరిగింది. ముందుగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి వీరనారప్ప జెండా ఆవిష్కరించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఆదినారాయణ నిర్వహించారు ముఖ్య అతిథులుగా సిపిఐ రాప్తాడు మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర హాజరై మాట్లా డుతూ..వర్షాలు లేక అదును దాటిపోతున్న ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయక సహకారాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం ఏడాదిలో ఏమి చేయక పోగా ప్రజలకు రైతులకు ఏమి చేయకుండానే సుపరిపా లన తొలి అడుగు అని ఆడంబరాలకు పోయి సంబరాలు చేసుకుంటున్నారు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్ట డంలో ప్రభుత్వం విఫలం అన్నారు ప్రభుత్వ ం విఫలం అని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సహాయం కింద ముందస్తుగానే 20000 రూపాయలు అకౌంట్ లోకి వేస్తామన్నారు. కానీ ఇంతవరకు కూడా డబ్బులు బ్యాంకులో జమ కాలేదు ఎందుకు రైతులపై ప్రజలపై ఈ వివక్షత, అదేవిధంగా రైతులకు 90 సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్ని రకాల పంటల విత్తనాలు అందించాలి మరియు ప్రతి ఏడాది పెరుగు తున్న సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నుంచి 5 లక్షల వరకు పంట రుణాలు అందించాలి. అదేవిధంగా వరి తదితర పం టలకు పక్క రాష్ట్రాల వలె మన రాష్ట్ర ప్రభుత్వం కూడా క్వింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని రైతులను వెంటనే ఆదుకోకపోతే భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆం ధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందో ళన కార్యక్రమాలు చేపట్టినందుకు సిద్ధమవుతున్నామని ప్రభుత్వాన్ని సిపిఐ రవీంద్ర హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చలపతి శాఖ కా ర్యదర్శి ఆదినారాయణ సహయ కా ర్యదర్శి మల్లన్న, లక్ష్మన్న, మల్లికార్జున, సోమ నాథ్, రాజమ్మ, పెద్దయ్య, ఖలీల్, నాగప్ప, బాబయ్య, రసూల్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## చెట్టుతో పర్యావరణ పరిరక్షణ సాధ్యం
### జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం వైద్యం జులై 13 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు చెట్లను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అనంతపురం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు కేంద్రీయ విశ్వవిద్యాలయ మూడవ తరగతి విద్యార్థిని సుంకర నవని చేపడుతున్న ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమాంలో భాగంగా ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో చిన్నారితో కలిసి చైర్పర్సన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణ సుం కర నవనీ చేస్తున్న ప్రయ త్నాన్ని ప్రతి ఒక్కరు హర్షించదగ్గ విషయమని చిన్నారిని స్ఫూర్తిగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు అనంతరం చిన్నారిని ప్రత్యేకంగా అభి నందించారు.



మొక్కలు నాటుతున్న జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

## సచివాలయ ఏఎన్ఎం ల ధర్నా
### భారీగా ముడుపులు తీసుకుని రీకౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారంటూ ఆరోపణ

అనంతపురం వైద్యం జులై 13 ప్రభాతవార్త

గత నెలలో ఏఎన్ఎం ల కౌన్సి లింగ్ నిర్వహించి, ఉద్యోగులకు స్థానాలను కేటాయించి జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వకుండా కాలయాపన చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పెద్ద మొత్తంలో కొందరు ఏఎన్ఎంలో నుండి డబ్బులు తీసుకుని రీ కౌన్సి లింగ్ నిర్వహిస్తున్నారు అంటూ సచివాలయ గ్రేడ్ 3 ఏఎన్ఎంలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గ్రేడ్ 3 ఏఎంఎల ఆన్లైన్ బదిలీ కౌన్సి లింగ్ జరిగింది గతంలో జరిగిన బదిలీలలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం బదిలీలను రద్దుచేసి రీ కౌన్సి లింగ్ నిర్వహించాలని ఆదేశించగా ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆదివారం గ్రేడ్ 3 ఏఎన్ఎంలకు బదిలీ కౌన్సి లింగ్ ప్రక్రియ చేపట్టారు అయితే గతంలో కౌన్సి లింగ్కు హాజరై నిబంధనల ప్రకారం వారికి కావాల్సి న స్థానాలను పొందిన కొందరు ఏఎన్ఎంలు రి కౌన్సి లింగ్ విషయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు ధర్నా విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి.కారులు కార్యాలయ గేట్లు మూసివేసి కౌన్సి లింగ్ ప్రక్రియను కొనసాగిం చా రు. తమ గోడును పట్టించుకోకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ. బి. దేవి కౌన్సి లింగ్ ప్రక్రియ నిర్వహించడాన్ని వారు తీవ్రంగా ఆక్షేపించారు. బదిలీలలో అర్హులైన అభ్య ర్థులకు స్థానాలను కేటా యించకుండా కేవలం ఆర్థిక ప్రయోజనాలు కల్పించిన వారికి అనుకూలమైన స్థానాలను కేటాయించారని ఈ సందర్భంగా వారు వాపో యారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది అవినీతికి చిరునామాగా మారి బదిలీ కౌన్సి లిం గ్లలో పెద్ద మొత్తంలో వెనకేసుకున్నారని ఆరోపించారు. గత బదిలీ కౌన్సి లింగ్‌లో తమకు కేటాయించిన స్థానాలకు జాయి నింగ్ ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ గేట్లు మూసివేస్తున్న సిబ్బంది



కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సచివాలయ గ్రేడ్ 3 ఏఎన్ఎంలు

## శ్రీ రేణుక యల్లమ్మతల్లికి బోనాలు

యాడికి, జులై 13 ప్రభాతవార్త

ఆషాడమాసం 3వ ఆదివారం పురస్కరించుకుని మండలంలోని రాయలచెరువు గ్రామంలోని శ్రీరేణుక యల్లమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పి ంచారు. అదేవిధంగా ఆలయం వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అర్చకులు అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు మేళతాళాలతో డప్పు వాయి ద్యాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులు కోరిన కోరికలను తీర్చే తల్లిగా స్థానిక భక్తు లు విశ్వసిస్తారు. అనంతరం అర్చకులు అమ్మవారి జీవిత చరిత్ర, ఆవశ్యకత, విశేషాల గురించి భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యా హ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



అమ్మవారికి బోనాలు తీసుకువెళ్తున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో శ్రీరేణుక యల్లమ్మతల్లి

## నాశిరకం టెంకాయలపై ఇఒకు ఫిర్యాదు



ఇఒతో మాట్లాడుతున్న కాకర్ల సరస్వతి



టెంకాయలు చెడిపోయిన దృశ్యం

తాడిపత్రిటౌన్, జులై 13 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీ అశ్వర్థనారాయణస్వామిని ఆదివారం హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమెన్ ఫోర్ట్ అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి దర్శించుకున్నారు. ఇందులో భాగంగా స్వామివారికి టెంకాలు కొట్టేందుకు అక్కడే విక్రయిస్తున్న టెంకాయలు కొనుగోలు చేశారు. వాటిని కొట్టగా అవి కుళ్లిపోయి దర్శనమిచ్చాయి. తాను తీసుకున్న నాలుగు టెంకాయలు కూడా నాశిరకంగా వుండి కుళ్ళి పోయి వున్నాయి. ఇదేమిటని టెంకాయలు అమ్మే వ్యక్తిని అడు గగా నేను గుమస్తాను నాకు తెలియదన్నారు. సరస్వతి కాంట్రాక్టర్ నెంబర్ అడుగగా గుమస్తా ఇవ్వలేదు. ఎంతో పేరు ప్రఖ్యాతలు గల శ్రీఅశ్వం నారాయణస్వామి దేవస్థానంలో ఇలా కుళ్ళిన టెంకాయలు అమ్ముతున్న వారి మీద చర్యలు తీసుకోవాలని ఇమె ఇఒకు ఫిర్యాదు చేశారు. ఇఒ సుబ్రహ్మణ్యం స్పందించి ఆ కాంట్రాక్టర్‌కు కాల్ చేసి గుమస్తాను పిలిపించి అన్ని టెంకాయలను కూడా అమ్మకుండా చేశారు. రేపటి నుండి ఇలాంటి నాశిరకం టెంకాయలను అమ్మకూడదని ఇఒ ఆదేశించారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకున్నందుకు కాకర్ల సరస్వతి ఇఒ సుబ్రహ్మణ్యంకు ధన్యవాదాలు తెలియచేశారు.

### వాల్మీకి రిజర్వేషన్ సమితి రాయలసీమ అధ్యక్షులుగా వాల్మీకి మాన్లుకోసే మూర్తి !

రాప్తాడు, జులై 13 ప్రభాతవార్త

వాల్మీకి రిజర్వేషన్ సమితి రాయ లసీమ అధ్యక్షుడిగా రాప్తాడు గ్రామా నికి చెందిన వాల్మీకి మన్లుకోసే మూర్తిని రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాన్లుకోసే మూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుటరీ అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి సోమశేఖర్, ఆదేశాలను పాటిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని వాల్మీకుల రిజర్వేషన్ పునరుద్ధరణ, వాల్మీకుల హక్కుల కోసం పోరాటం చేస్తానని వాల్మీ కుల సమస్యలపై జాతి ప్రయోజనాల కోసం పనిచేస్తానని తెలియజేసారు.

### బంగారు గొలుసు అపహరణ

పుట్లూరు, జులై 13 ప్రభాతవార్త

వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో వున్న బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన మండలంలోని కందికాపుల గ్రామ శివార్లలో ఆదివారం చోటుచేసు కొంది. వివరాలు ఇలా వున్నాయి. కందికాపుల గ్రామానికి చెందిన సులోచన అనే మహిళ గ్రామంలోని యర్రగుంటపల్లి రోడ్డులో ప్రతిరోజూ వాకింగ్ చేస్తుండేది. కాగా ఆదివారం వాకింగ్ చేస్తుండగా గ్రామ సమీపంలో గుర్తుతెలి యని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమెను కత్తితో బెదిరించి తన మెడలో వున్న బంగారు గొలుసును లాక్కెళ్లినట్లు భాధితురాలు వాపోయారు

## ఆర్డిటి సంస్థకు వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ మంజూరు చేయాలి : మేధావుల డిమాండ్
### - ప్రజా ప్రతినిధులు స్పందించాలని వినతి

అనంతపురం, జూలై 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ (ఆర్డిటి)కి సంబంధించిన ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సిఆర్‌ఏ)ను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన చొరవ చూపాలని, ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకురావాలని అనంతపురంలో మేధావుల సమావేశం డిమాండ్ చేసింది. స్థానిక ఉపాధ్యాయ భవనంలో ఆదివారం జరిగిన మేధావుల సమావేశంలో ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు సమస్యపై చర్చా వేదిక నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉప్పరపాటి వెంకటేశులు, ఎద్దులపల్లి కుమార్ నిర్వహించగా, ప్రముఖ రచయిత సంగీత వాణి రాయుడు అధ్యక్షత వహించారు. ఈ చర్చలో వివిధ వర్గాల చెందిన మేధావులు, కవులు, ప్రజా సంఘాల వారు, ఆర్డిటి అభిమానులు, సానుభూతిపరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. చర్చ వేదికలో ప్రముఖ కవి శాంతి నారాయణ, వంకిరెడ్డి రెడ్డప్ప రెడ్డి, హావాబ్ ఖాన్, తిప్పేస్వామి, హనుమంత రాయుడు, డాక్టర్ వంశీకృష్ణ వంటి ప్రముఖులు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. వక్తలు తమ ప్రసంగాల్లో ఆర్డిటి సంస్థ అనేక దశాబ్దాలుగా అనంతపురం జిల్లాలో పేదల అభ్యున్నతికి చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. వేలాది గ్రామాల్లో విద్య, ఆరోగ్య సేవలు, ఉపాధి అవకాశాలు కల్పించిన ఆర్డిటి సేవలు అమూల్యమని వారు పేర్కొన్నారు. ఈ సం దర్భంగా జిల్లా వ్యాప్తంగా మేధావులు, కవులు, రచం ఏతలు, ప్రజా స్వామ్యవాదులు సమావేశానికి హాజరై, ఆర్డిటి సేవలను కొనియాడారు. ఆ సంస్థ లక్షల మందికి మేలు చేసిన నేపథ్యం లో చర్చా వేదికలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరిం చాలన్న డిమాండ్ వినిపించింది. ఆర్డిటిని రక్షించేందుకు తాము మద్దతుగా నిలబడతామని పలువురు అభిప్రాయపడ్డారు. ఆర్డిటి సేవలు ఆగిపోవడం అనేది సామాజికంగా పెద్ద నష్టంగా మిగులుతుంది. అందుకే దాని సేవలు కొనసాగేందుకు అందరం కలిసికట్టుగా నిలవాలి" అని వక్తలు పేర్కొన్నారు.



ఆర్‌డిటీకి ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్న చేస్తున్న దృశ్యం

## కేంద్రంలో మోది, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కలయిక అభివృద్ధికి మార్గం...!

( **మొదటి పేజీ తరువాయి** ) నిర్మాణాలు పూర్తి కాలేదన్నారు. అందుకే డైరెక్ట్ పంపింగ్ చేస్తూ తాత్కాలికంగా నీరు ఇస్తున్నామని, కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదని త్వరలోట్యాంకులు పూర్తవుతాయన్నారు. అదే విధంగా చేనేతలకు కొత్తశక్తిని ఇవ్వాలనే లక్ష్యంతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు కోసం కేంద్రం ఇన్ ప్రిన్సిపల్ ఆమోదం తెలిపిందన్నారు. కేంద్రం నుంచి రూ.30కోట్లు, రాష్ట్రం నుంచి రూ.10కోట్లు కలిపి మొత్తం రూ.40 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. ఈ క్లస్టర్ నిర్మాణానికి మార్కెట్ రేట్ తో స్థలాన్ని కేటాయిం చామన్నారు. టెండర్లకు సిద్ధంగా ఉన్నామని ఇది 20వేల మందికి ఉపాధిని కల్పించడమేకాక మార్కెటింగ్ వ్యవస్థ కూడా చేనేతల చేతిలోకి వస్తుందన్నారు. పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని అధికారులకు అప్పగించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్డైరెక్టర్ కమతంకాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చిం తలపల్లి మహేశ్ చౌదరి,పట్టణ అధ్యక్షుడు పరిశేసుదాకర్, నాయకులు సంధారాఘవ, పణికుమార్, నాగూర్ హుస్సేన్, పురుషోత్తంగౌడ్, భీమనేని ప్రసా దానాయుడు, రాళ్లపల్లి షరీప్, బొట్టు కిష్ట, జింకలరా జన్న, కేశగాళ్ల శీన, అడ్రామహేశ్, బీజేపీ నాయకులు జింకా చంద్ర,, గొటూ రుచంద్ర, సాకేఒ బుళేశు, జనసేననాయకులు అడ్డగిరి శ్యాంకుమార్ పాల్గొన్నారు.



పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సత్యకుమార్

## ప్రముఖ సినీ నటుడు కోటా శ్రీనివాసరావు మృతి పట్ల సంతాపం తెలిపిన శ్రీధర్ చౌదరి

కూడేరు, జులై 13 ప్రభాత వార్త

భారతీయ సినిమా రంగంలో ముఖ్యంగా తెలుగు చిత్రపరిశ్రమ కు కోటా శ్రీనివాసరావు అందిం చిన సేవలు అమూల్యమైనవని తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, నీ నవ్వేచాలు సినీ నిర్మత అయిన గుండారపు శ్రీధర్‌చౌదరి కొనియా డారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ.. కోటా శ్రీనివాసరావు విలక్షణమైన నటనలతో, విభి న్నమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నా రు. అయన కేవలం నటుడిగానే కాకుండా, ఒక ప్రజాప్రతినిధిగా కూడా విజ యవాడ తూర్పునియోజక వర్గం ఎమ్మెల్యేగా తన వంతు ప్రజలకు సేవలు అందించారన్నారు. రాజకీయాలలో కూడా నిజాయితీగా తన పాత్ర పోషించా రన్నారు. ఆయన మృతి తెలుగు చిత్రసీమకు, అభిమానులకు, కుటుంబ సభ్యులకు, ఎంతో తీరని లోటని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవం తుడిని కోరుకొంటున్నామన్నారు. వారి కుటుంబానికి, సన్నిహితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



మాట్లాడు తున్న శ్రీధర్ చౌదరి

## ఎండిపోతున్న పత్తి పంటను దున్నేసిన రైతులు



పత్తి పంటను దున్ని వేస్తున్న దృశ్యం

యాడికి, జులై 13 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఎండుతున్న పత్తిపంటను రైతులు ఆదివారం దున్నివేశారు. ముందస్తు చినుకులు పడడంతో రైతులు ఆనందంగా తమ పొలాలను దుక్కి దున్ని విత్తనం వేయడం జరిగింది. అయితే విత్తనం మొలకెత్తిన తరువాత వర్షాలు కురవకపోవడంతో పంట ఎండిపోతోంది. దీంతో చేసేదిలేక మండలంలోని నిట్టూరు, చిక్కేపల్లి, కమలపాడు గ్రామాల్లో దాదాపు వంద ఎకరాల్లో సాగుచేసిన పత్తి పంటను రైతులు దున్నివేశారు. వర్షం కురవకపోవడంతో పంట ఎండుతుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పంటను దున్నేస్తున్నట్లు రైతులు బాధాతప్త హృదయంతో విలేకరులకు తెలుపుకోవడం విశేషం.

## మాజీ ఎమ్మెల్యే వి.కె సతీమణి పార్వతమ్మ మృతి

( **మొదటి పేజీ తరువాయి** ) సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, బి.కేశవరెడ్డి, ఎన్.శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, టి.నారా యణస్వామి, నగర సహాయ కార్యదర్శులు బి.రమణయ్య, వి.కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కుల్లాయిస్వామి, నగర కార్యవర్గ సభ్యులు ఎల్లట్ల నారాయణస్వామి, చిత్రచేడు రామాంజనేయులు, శ్రీనివాసులు, బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి, స్వామి, సిపిఐ నాయకులు సుందర్రాజు అనేక సిపిఐ కార్యకర్తలు నివాళులర్పించారు. కాగా సిపిఐ అగ్ర నాయకులు కీ.శే.వికె సతీమణి పార్వతమ్మ మృతి భాదాకరం అని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసుల నాయుడు, నీటిపారుదల నిపుణులు టి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కా.వికె ఉన్న కాలంలో ఎంత అభిమానంగా ఉండేవారో, అంతే అభిమానంగా, ఆప్యాయతతో పార్వతమ్మ మాట్లాడేవారు, అతిథి మర్యాదలు చేసేవారు. వద్దని వారించిన వినిపించుకునే వారు కాదు అని అభిప్రాయపడ్డారు. అమ్మ మితభాషి. గొప్ప సంస్కారవంతురాలు. అనిర్వచనీయమైన అనుబం ధం వికె కుటుంబంతో పెనవేసుకు పోయింది. అమ్మ పార్వతమ్మ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసు న్నామని పలు వురు సంతాపం వ్యక్తం చేశారు. కాగా సోమవారం ఉద యం అనంత పురంలోని హరి చంద్ర ఘాట్‌లో పార్వత మ్మ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



వీకే ఆదినారాయణ రెడ్డితో ఆయన సతీమణి పార్వతమ్మ

## అధైర్య పడకండి.. టిడిపి కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే అమిలినేని

### ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన.. ఎమ్మెల్యే



విద్యార్థినికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే



మృతి చెందిన మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్ జూలై 13 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. ఆదివారం రోజున మండల పరిధిలోని తూర్పు కోడిపల్లి గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసు కునేందుకు ఇంటిం టికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర మండల పార్టీ నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ లక్ష్మీ దేవి, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు,అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చౌడప్పను పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.. ఎస్సీ కాలనీ లోనే డయాలసిస్ వ్యాధితో మృతి చెందిన వెట్టి మల్లేష్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.. ఇటీవలే మృతి చెందిన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరమార్శించి వారి కుమార్తె వర్షకు ఉచితంగా నర్సింగ్ విద్య అందించేందుకు అనిత కరెస్పాండంట్ అఫ్ కేపీకే అండ్ అద్వైత కాలేజ్ అఫ్ నర్సింగ్ అనంతపురము కళాశాల యాజమాన్యంతో మాట్లాడారు.. మరొక అమ్మాయి ఎస్ వనితకు పీవీవీకేకే కళాశాల హాస్టల్ కోసం 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారిరువురికి బట్టలు అన్ని ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.. అలాగే తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో అనాథలుగా మారిన అభి, రేవంత్ లను కళ్యాణదుర్గంలో పాఠశాలతో పాటు హాస్టల్ వసతి ఏర్పాటు చేయించారు.. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.. ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు పింఛన్లు మం జూరు చేయి స్తామని భరోసా ఇచ్చారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడు గులో భాగంగా సమస్యలు తెలుసు కునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసు కుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. ప్రతి గ్రామం లోనూ పర్యటిస్తామని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటానని తెలిపారు..

## గుత్తి రామకృష్ణ సేవలు చిరస్మరణీయం



గుత్తి రామకృష్ణ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జులై 13 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు గుత్తి రామకృష్ణ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. గుత్తి రామకృష్ణ 110వ జయంతి వేడుకలను తెలుగు వెలుగు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కృష్ణ కళామందిర్‌లో నిర్వహించారు. ముందుగా గుత్తి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి రామకృష్ణ తనయుడు, సీనియర్ జర్నలిస్టు గుత్తి ఆనందవర్ధన్, గుంటి మురళీ కృష్ణ, రచయితలు డాక్టర్ గిరిధరప్రసాద్‌రాయ్, దాసన్నగారి కృష్ణమూర్తి, షేక్ రియాజుద్దీన్, డాక్టర్ జూటూరు షరీఫ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా చరిత్రలో గుత్తి రామకృష్ణది ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, తొలితరం కథకులు, జర్నలిస్టుగా గుత్తి రామకృష్ణ విశేష సేవలందించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలు శిక్ష అనుభవించి, పోలీసుల కాల్పుల్లో ఒక కన్ను కోల్పోయిన ధీరుడు గుత్తి రామకృష్ణ అన్నారు. ముఖ్యంగా ఆనాటి రాయలసీమ కరువు పరిస్థితులను కథల రూపంలో బయటి ప్రపంచానికి తెలియజేసిన తొలి కథకులుగా పేరొం దాన్నారు. అలాగే గాంధీజీ పిలుపు మేరకు ఐదుకల్లు సదాశివన్, యర్రమల కొండప్పలతో కలిసి హరిజన హాస్టల్ నిర్వహించిన ఘనత గుత్తి రామకృష్ణకే దక్కుతుందన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన దిశగా గుత్తి ఆనందవర్ధన్ గౌరవాధ్యక్షులుగా, తోట నాగరాజు కన్వీనర్‌గా "గుత్తి రామకృష్ణ స్మారక కమిటీ" ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటి ంచారు. ఈ కార్యక్రమంలో టి.వి.రెడ్డి, తోట నాగరాజు, సింగరాయని శ్రీనివాసులు, కె.పి. రాజు, చెట్ల ఈరన్న, అల్తాఫ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సంక్షేమ పథకాల కరపత్రా లను అందచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



పథకాల గురించి అడిగి తెలుసు కుంటున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పుట్లూరు, జూలై 13 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికీ అందచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చేపడుతన్న అభివృద్ధిని చూసి వైసిపికి నిద్ర రాలేదని ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మెగా డిఎస్‌సి పూర్తి చేశామని అదేవిధంగా అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామని, ఉచిత ఇసుక అందచేస్తున్నామని, ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అందరికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు.

**గోకులం షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అనంతరం ఎస్‌సి కాలనీలో 2.30 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్డును ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలకు బి.టి. రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, గోకులం షెడ్లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు. తక్కలపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డును, 9 లక్షల రూపాయలతో 5 గోకులం షెడ్లను, 60 వేల రూపాయలతో 2 పశువుల తొట్లను, 11 లక్షల రూపాయలతో 14 ఫారం పాండ్లను నిర్మించామని తెలిపారు. రైతులు అంతర్గత పంటలు పండించేందుకు పెసర విత్తన సంచులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పంపిణీ చేశారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని, అదేవిధంగా మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ కాలనీ నుంచి గుత్తి రోడ్డు కు లింక్ రోడ్డును వేస్తాము

### సూపరి పాలన లో ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రజలకు తొలి అడుగు కరపత్రాల్లో అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జులై 13 ప్రభాతవార్త :

30 ఏళ్లుగా అనంతపురం రాజీవ్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్న డంపింగ్ యార్డ్ సమస్యకు వారం రోజుల్లో పరిష్కా రంచూపించబోతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గపాటి ప్రసాద్ తెలిపారు. రాజీవ్ కాలనీలో ఆయన ఇవాళ సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా తల్లివందనం పథకం ఇంట్లో ఎంత మంది ఉన్నా అందరికీ వస్తోందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అన్న కాంటీన్ల వలన తమకు సమయానికి ఆహారం దొరుకుతోందని కొందరు కూలీలు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి నాయకులు రాజీవ్ కాలనీ ని పూర్తిగా విస్మరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తామ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ విద్యుత్ సమస్యను పరిష్కరించమన్నారు.

డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరి ష్కారం చూపించే విధంగా చెత్త తరలిస్తున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ ని కూడా అక్టోబర్ 2 నాటికి తరలిస్తామన్నారు. వారం రోజుల్లో ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. గుత్తి రోడ్డు నుంచి రాజీవ్ కాలనీకి లింక్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో జగన్ రెడ్డి రాజకీయ కక్షతో అన్న క్యాంటీన్లను మూసివే యించారని.. దీని వలన ఎంతో మంది కూలీలు, పేద వర్గాల వారు ఇబ్బందులు పడ్డారన్నారు. అందుకే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాం టీన్లు తెరిపించామన్నారు. నగరంలో డంపింగ్ యార్డ్‌తో పాటు డ్రైనేజీ, నడిమివంక, మరువ వంకల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తు న్న ట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ హరి, లింగమయ్య, సాదిక్, మాబు, శోభ, చౌడయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, దాదాపీర్, బాబు, గోపాల్, ఖాసీం, రజాక్, రహీమ్, నబీరసూల్, వెంకటేశులు, నాగరాజు, సాంబ శివుడు, ధనమూర్తి, కృష్ణ మూర్తి, జి. అశోక్, ప్రభాకర్, జిలాన్ భాష, అశోక్, టిడిపి నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కదిరిలో.. భూ కబ్జా దారులపై చర్యలేవీ..?



భవన నిర్మాణ కార్మికుడు బాబ్‌జాన్



తహశీల్దారు మురళీ కృష్ణ

( మొదటి పేజీ తరువాయి ) కాలయాపన చేసి చివరకు జాగా కోసం పేదలు నిరీక్షణ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. కబ్జా దారులు కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు దోచేస్తున్న పలు సందర్భాలలో పిర్యాదులు చేసిన ప్రభుత్వం అధికారులు చోద్యం చూస్తూ వాళ్లు ఏమి చేసిన సరేనంటూ వత్తాసు పలుకుతూ కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కదిరిలో అడిగేవారు ప్రశ్నించేవారు లేకపోవడంతో వైసిపి నేతలు కబ్జాదారులు గతంలో రెచ్చిపోయారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములతో పాటు గత ప్రభుత్వాల హయాంలో ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీలలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ పేరుతో పెద్ద ఎత్తున పలువురు పేరుతో నకిలీ పత్రాలతో కబ్జాలకు పాల్పడి నకిలీ పట్టాలు సృష్టించి విక్రయించారు. కబ్జా చేసిన భూములలో పెద్ద పెద్ద భవనాలు కూడా నిర్మించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి పలు సందర్భాలలో పలువురు పిర్యాదు చేశారు. దీంతో గతంలో ఎమ్మెల్యే కందికుంట ఆ కాలనీలలో పర్యటించి అక్రమాల పై విచారణకు ఆదేశించి నకిలీ ఇంటి నివేశ పట్టాలు బాగోతం తేల్చాలని అధికారులకు సూచించారు. విచారణ చేపట్టిన తర్వాత వీరి ఆగడాలు పెద్ద ఎత్తున బయటపడ్డాయి. కదిరి చుట్టుపక్కల ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి ఇష్టానుసారంగా విక్రయాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఆర్డీఓ వివిఎస్ శర్మ కదిరిలోని జగనన్న కాలనీలు, పార్థసారథి, దేవానంద్, బండారు లక్ష్మణ్ కాలనీలతో పాటు సర్వేనెంబర్ 1713, 1769 1770, 83, 96లలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు పేదలు, కార్మికులు పేరుతో కబ్జా చేసి ఇతరులకు విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కబ్జాలు, నకిలీ పట్టాలు, భూ అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక అందజేయాలని ఆదేశించారు అయితే ఆదేశించి రెండు నెలలు అవుతున్న నేటికీ నివేదిక ఉన్నత స్థాయి అధికారులకు రెవెన్యూ అధికారులు ఇవ్వకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగు టీములు విచారణ కమిటీ సభ్యులుగా అధికారులను నియమించినప్పటికీ అక్రమాలు గుర్తించడంలో విఫలమయ్యారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత నెల జూన్ 9నే నివేదిక ఇస్తామని తెలిపిన రెవెన్యూ అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఎర్రగుంటపల్లి జగనన్న కాలనీలో వందలాది నకిలీ పెట్టాలని సృష్టించి గత వైసీపీ ప్రభుత్వ హయంలో వైసిపి నేతలు లక్షలకు విక్రయించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన తమకు కేటాయించిన ఇంటి పట్టాలను సైతం కబ్జా చేసి ఆ సంఘానికి సంబంధం లేని ఇతరులకు విక్రయించారని పలువురు కార్మికులు కలెక్టర్ ఆర్డీఓ తహశీల్దార్‌కి పలుమార్లు వినతిపత్రం అందజేశారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నప్పటికీ గత వైసిపి పాలనలో పనిచేసిన రెవిన్యూ కింద స్థాయి సిబ్బంది వైసిపి నేతల అక్రమాలు బయటపడకుండా చూస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. కొంతమంది రెవెన్యూ సిబ్బందిపై కబ్జాదారులు ఒత్తిడి చేసి నివేదికలో తమ పేర్లు లేకుండా జాగ్రత్త పడు తున్నట్లు సమాచారం. కదిరి చుట్టు పక్కల పెద్ద ఎత్తున భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకో వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**కాళ్లరిగేలా తిరుగు తున్న కాలయాపనతో సరి : భవన నిర్మాణ కార్మికుడు బాబ్జాన్**

కదిరి పట్టణం సర్వే నెంబర్ 1713, 1769, 70లో భవన నిర్మాణ కార్మికుల కోసం గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలను తమకు కేటాయించకుండా వాటిని ఇతరులకు విక్రయించి కోట్లు గడించారని విచారణ జరిపించి బాధితు లకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్డీఓ తహశీల్దార్‌లకు పిర్యాదు చేసి కాల్లు అరిగేలా కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తూన్న తమకు న్యాయం చేయకపోగా విచారణ పేరుతో అధికారులు కాలాయపన చేస్తున్నారు.

**నివేదికలు అందజేయడంలో కొంత జాప్యం : తాసిల్దార్**

కదిరి పట్టణంలో ఇంటి పట్టాలు బాగోతంపై కదిరి తహసిల్దార్ మురళీకృష్ణను వివరణ కోరగా.. కదిరి చుట్టుపక్కల భూ అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు అందాయని ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు విచారణ కోసం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించాం. అయితే కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు కొన్ని పనులలో విచారణ జాప్యం అవుతున్నదని త్వరలోనే నివేదికలు తెప్పించుకొని ఉన్నతాధికారులకు నివేదిస్తాం

## వైసిపి ఆయుధం సోషల్ మీడియానే

### - ప్రభుత్వ మోసాలు, వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి

### - సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత



కార్యకర్తలతో కలిసి రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అనంత

అనంతపురం సిటీ, జులై 13 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి బలం, ఆయుధం సోషల్ మీడియా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో జిల్లా సోషల్ మీడియా విభాగం సమావేశాన్ని నిర్వహించారు. సోషల్ మీడియా జిల్లా విభాగం అధ్యక్షులు నరేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి సోషల్ మీడియా టాక్స్‌ఫోర్స్ కమిటీ సభ్యులు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడు తూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతంలో సోషల్ మీడియా క్రియాశీలక పాత్ర పోషిస్తోందన్నారు. వైసిపి బలం సోషల్ మీడియా కాబట్టే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలుత సోషల్ మీడియా కార్య కర్తలపైనే అక్రమ కేసులు బనాయించారన్నారు. అయినప్పటికీ కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడకుండా సమర్థవంతంగా పని చేస్తున్నారన్నారు. వైసిపి అధిష్టా నం సైతం సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా నిలిచేందుకు ప్రత్యేకంగా టాక్స్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి లీటల్ సెల్ కమిటీలతో సమన్వయం చేస్తూ అక్రమ కేసులపై పోరాడారన్నారు. నేటి డిజిటల్ యుగంలో ప్రజలకు అర్థమయ్యేలా ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదిక ద్వారా తీసుకెళ్లాలని సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలకు తావు లేకుండా సృజనాత్మక పోస్టులను చేయాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని సూచించారు. వైపిపి పాలనలో రూ.2.80 లక్షల కోట్లు రాజకీయాలకు అతీతంగా పేదలకు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు.

13 నెలల కాలంలో ఇచ్చిన హామీలను కూట మి ప్రభుత్వం అమలు చేయకపోగా ప్రశ్నించిన వారి పై వేదింపులకు గురి చేస్తోందన్నారు. ఏడాదిపాలనలో కూటమి ప్రభు త్వం రూ.81వేలు ప్రజలకు బాకీ పడిందని, వీటిని వెంటనే ప్రజలకు వివరిం చేం దుకై రీకాల్ చంద్రబా బు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించడం జరుగుతో ందన్నారు. పని చేసే ప్రతి సోషల్ మీడి యా కార్యకర్తకు రాబోయే రోజుల్లో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభు త్వంలో అనంతపురంలో రూ. 1118 కోట్లు తెచ్చామని ప్రజా ప్రతిని ధులు అంటున్నారని, కొత్తగా తెచ్చిన పనులకు సంబంధించి జీవోలు, ఆర ర్లు చూపించమంటే కళ్లు కనపడటం లేదా అని విమర్శిస్తున్నారన్నారు. అధి కారం వారికి నెత్తికెక్కిందని, కొంత మంది ఎమ్మెల్యేల్లో ఫ్రస్టే షన్ వస్తోం దన్నారు. వైఎస్.జగన్‌కు వస్తున్న ప్రజాధరణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్న తీరును చూసి అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతు న్నాయన్నారు. టాక్స్‌ఫోర్స్ కమిటీ సభ్యులు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. సోషల్ మీడియా కార్యకర్తలు లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో, జిల్లాలో నియోజకవర్గాల్లో జరుగుతున్న పరిణా మాల ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ వాటికి అనుగుణంగా వైసిపి మేలు జరిగే సృజనాత్మక పోస్టులను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి సోషల్ మీడియా కార్యకర్త రాబోయే ఎన్నికల్లో వైసిపిని అధికారంలోకి తీసుకొచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నగరా ధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, బూత్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, సోషల్ మీడి యా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబాసలామ్, కల్చరల్ విభాగం నగరాధ్యక్షులు కేశవరెడ్డి, ఇంటలెక్చువల్ ఫక్షరం రాష్ట్ర కార్యదర్శి తానిష, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దాదాఖలందర్, జడ్పిటిసి నీలం భాస్కర్, అనంతపురం అర్బన్ సోషల్ మీడియా కన్వీనర్ గోళ్ల శ్రావణ్‌రెడ్డితోపాటు పెద్ద ఎత్తున సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటల సాగు అంతంత మాత్రమే..!



ప్రస్తుతం సాగులోవున్న వేరుశెనగ పంట



సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

( మొదటి పేజీ తరువాయి ) వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 159.4 మిల్లీమీటర్లు కాగా 289.28 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జూలై నెలలో సాధారణ వర్షపాతం 104.08 మిల్లీమీటర్లుకాగా ఇప్పటివరకు 38.15 మిల్లీమీటర్లు మాత్రమే వర్షం కురిసింది. దీంతో డివిజన్‌లోని నాలుగు మండలాల్లో ఖరీఫ్ పంటల సాధారణ సాగు విస్తీర్ణం 55,147 హెక్టార్లుకాగా ఇప్పటి వరకు కేవలం 9,473 హెక్టార్ల లోనే పంటలు సాగయ్యాయి. ఇందులో ప్రధాన పంట వేరుశె నగ 28,969 హెక్టార్లలో సాగవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 3,569.2 హెక్టార్లలోనే సాగవ్వడం విశేషంగా చెప్పాలి. సాగుకు అనుకూలమైన వర్షాలు కురవకపోవడంతో ఇప్పటికే అనేక మంది రైతులు వేరుశెనగ విత్తనాలను వ్యాపారులకు విక్రయించుకొంటున్నారు. మరికొందరు మాత్రం ఈ నెలాఖరు వరకు చూసి ఆపై ఇతరత్రా ప్రత్యాన్నాయ పంటలను సాగు చేసుకుందామని భావిస్తున్నారు. ఉరవకొండ మండలంలో 10,783 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణకాగా కేవలం 920 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. ఇందులో 600 హెక్టార్లలో వేరుశెనగ, 300 హెక్టార్లలో కందులు, 20 హెక్టార్లలో మొక్కజొన్న సాగైంది. విడపనకల్లు మండలంలో 7,405 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణంకాగా ఇప్పటివరకు 230 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. ఇందులో 142 హెక్టార్లలో వేరుశెనగ, 64 హెక్టార్లలో కందులు, 24 హెక్టార్లలో మొక్కజొన్న సాగైంది. వజ్రకరూరు మండలంలో 18,729 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణంకాగా ఇప్పటివరకు కేవలం 2,308.8 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. ఇందులో కందులు 1,627.7 హెక్టార్లలో, వేరుశెనగ 638.2 హెక్టార్లలో, ఆముదం 34.7 హెక్టార్లలో, పత్తి 8.2 హెక్టార్లలో సాగైంది. గుంతకల్లు మండలంలో 18,230 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణంకాగా ఇప్పటివరకు 6,015 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. ఇందులో కందులు 2,928 హెక్టార్లలో, వేరుశెనగ 2,189 హెక్టార్లలో, ఆముదం 530 హెక్టార్లలో, సద్దలు 191 హెక్టార్ల లో, మొక్కజొన్న 151 హెక్టార్లలో, పత్తి 24 హెక్టార్లలో సాగైంది.

**జూలై 15 వరకు వేరుశెనగ విత్తుకోవచ్చు :** జూలై 15 వరకు రైతులు వేరుశెనగ పంటను సాగు చేసుకోవచ్చని ఉరవకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) ఎస్.సత్యనారాయణ తెలిపారు. కందిలో లేపాక్షి, నిర్మల్, ధనలక్ష్మి, సూపర్ పింక్, ఆముదంలో ఐసీహెచ్-5 రకం పంటలను ఆగస్టు 15 వరకు విత్తుకోవచ్చన్నారు. మే, జూన్ నెలల్లో వర్షాలు సాధారణంగా కురవగా జూలై నెలలో ఇప్పటివరకు లోటు వర్షపాతం నమోదు అయిందన్నారు. ఈ దశలో ఇప్పటికే సాగైన వేరుశెనగ పంటకు 5శాతం యూరియా ద్రావణం లేదా ఫార్ములా-6 పిచికారి చేసుకోవా లన్నారు. ప్రత్యాన్నాయ పంటల ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నామన్నారు. కొర్రలు, జొన్నలు, ఉలువలు, పెసర, ఆలసంద విత్తనాలకై ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు. ప్రతి ఎకరాను రైతులు బీడు లేకుండా పంటలు సాగు అయ్యేలా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా రైతుల్లో అవగాహన కల్పించడం జరుగుతోందని ఏడీఏ ఎస్.సత్యనారాయణ వివరించారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూలై 13 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం తీసుకె ళ్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాయినవారి పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ.. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు కరపత్రాలను అందజేస్తూ వివరించారు. అధికారంలోకి రాగానే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లు పెంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ జడ్పిటిసి శాలిని, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతి నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, ఆయకట్టు సంఘం అధ్యక్షులు బోయ సత్య నారాయణ, అనిల్‌కుమార్, మాసుల్ చంద్ర మోహన్, ఉల్లికల్లు రంగారెడ్డి, శంకర్, రాఘవరెడ్డి, మాజీ మండల కన్వీనర్ చిదంబర దొర, పొలమయ్య, మాజీ ఎంపిపి లక్ష్మిదేవమ్మ, కె.పెద్దన్న, నవీన్‌కుమార్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల ముందుకు...మేనిఫెస్టో మోసాలు..!!



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

( మొదటి పేజీ తరువాయి ) మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రజలను వంచిస్తున్న తీరును వివరిస్తూ పార్టీ రూపొందించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ స్కాన్‌ను ఆవిష్కరించారు. చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్న తీరును ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఉషాశ్రీచరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఎంపిటిసి సోమశేఖర్, సర్పంచు వాసునాయక్, రాఘవేంద్ర, మాజీ డీలర్ అశ్వర్థరెడ్డి, దిగువగంగంపల్లి బయపరెడ్డి, గుంతపల్లి రంగారెడ్డి, హేమసుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆలూరు సాంబశివారెడ్డి



ఆర్థిక సాయం అందిస్తున్న ఆలూరు సాంబశివరెడ్డి

శింగనమల, జూలై 13 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు, ఎస్సీ కాలనీకి చెందిన బొందలవాడ నారాయణ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ గ్లోబల్ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో నారాయణ కుమారుడు మహేష్‌కు రూ.20వేలను ఆర్థిక సాయం అందించారు.